

బీజేపీ గ్రామ కమిటీ నియామకం

జన్నారం, ఏప్రిల్ 7 : కలమడుగు గ్రామ బీజేపీ కమిటీని నియామకం చేసినట్లు మండల అధ్యక్షుడు మధుసూదన్‌రావు తెలిపారు. అధ్యక్షుడిగా విష్ణుమూర్తి, ప్రధాన కార్యదర్శిగా గంగాధర్, ఉపాధ్యక్షులుగా సురేష్, చుక్కన్న, కోశాధికారిగా రవి, కార్యదర్శులుగా తిరుపతి, మల్లేష్, సలహాదారులుగా మల్లేష్, వెంకటేష్, గోపాల్, వెంకటేష్, సభ్యులుగా సుదర్శన్, గంగమల్లు, మల్లేష్, శ్రీనివాస్, భూమన్న నియమించినట్లు తెలిపారు.

రంజాన్ వేళలు
ఇఫ్తార్ | 6:33 సోమవారం
సహర్ | 4:41 మంగళవారం

ప్రశాంతంగా మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష



విద్యార్థుల హాల్‌టికెట్‌లు పరిశీలిస్తున్న అధికారులు

ఏసీసీ, ఏప్రిల్ 7 : తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఆదివారం జిల్లా వ్యాప్తంగా సజావుగా జరిగింది. పది పరీక్ష కేంద్రాల్లో 6వ తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన పరీక్షకు 1358 మంది విద్యార్థులకుగాను 1135 మంది హాజరయ్యారు. 7వ తరగతి నుంచి 10వ తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన పరీక్షకు 2513 మందికి గాను 2084 మంది హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డీఈవో యాదయ్య తెలిపారు.

కోటపల్లి: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 6 నుంచి 10వ తరగతుల్లో ఆదివారం ప్రవేశం కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని చీఫ్ సూపరింటెండెంట్ లక్ష్మారెడ్డి, డిపార్టుమెంటల్ ఆఫీసర్ గుండేటి యోగేశ్వర్‌లు తెలిపారు. పరిశీలకులుగా ఉన్నత పాఠశాల హెచ్ఎం కృష్ణమూర్తి వ్యవహరించారు.

మందమర్రిరూరల్: ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు ప్రిన్సిపాల్ జయకృష్ణరెడ్డి తెలిపారు. సింగరేణి, కార్మెల్ పాఠశాలల్లో పరీక్ష కేంద్రాల్లో పరీక్ష ప్రశాంతంగా జరిగిందని తెలిపారు.

సంత్ రామారావ్ మహారాజ్ విగ్రహావిష్కరణ



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

జన్నారం, ఏప్రిల్ 7: జన్నారంలో సంత్ బాపు రామారావ్ మహారాజ్ విగ్రహాన్ని ఆదివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్, ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్‌లు ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జీడిమామిడి చెట్టును నరికివేస్తున్న దృశ్యం

కాజు తోటలు కనుమరుగు

- దిగుబడి రాక జీడిమామిడి తోటల నరికివేత
- వయోభారంతో కాపుతగ్గిన ముదురు చెట్లు
- పెట్టుబడులు రాక నష్టాల్లో రైతులు
- ప్రత్యామ్నాయం వైపు అడుగులు
- తోటల పునరుద్ధరణను పట్టించుకోని ప్రభుత్వం

నెన్నెల, ఏప్రిల్ 7: కాజు పంటకు కష్టకాలం వచ్చింది. డ్రైఫ్రూట్స్‌లో రారాజు లాంటి కాజు పంట జిల్లాలో అంతరించిపోతోంది. జీడిమామిడి తోటల్లో కొన్నేళ్ళుగా దిగుబడి రాకపోవడడంతో తోటల నిర్వహణ రైతులకు భారంగా మారింది. నష్టాల్లో కూరుకుపోయిన రైతులు కాజు చెట్లను నరికేస్తున్నారు. జీడి తోటలను తొలగించి ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ డ్రైఫ్రూట్స్ మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న కాజును పండించే తోటలు రెండు మూడేళ్లలో జిల్లాలో కానరాకుండా పోయే ప్రమాదం ఉంది.

● గింజ.. పండు.. పిప్పి ఉపయోగకరమే

జీడి మామిడి కాయకు కింది భాగంలో గింజ ఉంటుంది. పక్వానికి వచ్చిన పండు నుంచి గింజను వేరు చేస్తారు. నూనె(జీడీ)తో నిండి ఉండే గింజను ప్రాసెస్ చేస్తేనే మనం తింటున్న తెల్లని కాజు తయారవుతుంది. జీడి పప్పునకు ఎంత క్రేజ్ ఉందో డ్రైఫూట్స్ తినే వారికి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. గింజలు సేకరించిన తరువాత మిగిలిపోయిన పండ్లు కూడా పలు రకాలుగా పనికి వస్తాయి. జీడిమామిడి పండ్ల రసంతో కూల్‌డ్రింక్స్, గుజ్జుతో జామ్, మిక్స్‌డ్ ఫ్రూట్ జామ్, చట్నీ, టాఫీ, వినిగర్, తయారుచేస్తారు. జ్యూస్ తీసిన తరువాత వచ్చే పిప్పి కూడా చాలా రకాలుగా ఉపయోగపడుతుంది. దాన్ని ఎండబెట్టి పశువులకు, కోళ్లకు దాణాగా, వర్మీ కంపోస్టుగా ఉపయోగిస్తారు. ఈ పిప్పి నుంచి పెక్టిన్ అనే రసాయనాన్ని ఉత్పత్తి చేస్తారు. పెక్టిన్‌ను జామ్, సాస్, కెచప్‌ల తయారీలో వాడతారు. జీడి పండ్లలో ఎన్నో ఔషధగుణాలు ఉన్నాయి. నీళ్ల విరేచనాలు, స్కర్వీ వ్యాధికి, మూత్రపిండాల సమస్యలు, డ్రాప్సీ వ్యాధి నివారణకు వాడే మందులు జీడిమామిడి పండ్లతో తయారు చేస్తారు. ఇన్ని ఉపయోగాలున్న జీడి మామిడి మన ప్రాంతంలో కనుమరుగు అవుతోంది.

● గిరిజనులే అధికం..

దాదాపు నాలుగు దశాబ్దాల కిందట నెన్నెల మండలం చిత్తాపూర్ గ్రామానికి చెందిన ఎస్.వీ.రాజిరెడ్డి అనే భూస్వామి ఇక్కడి భూములు మామిడి, జీడిమామిడి చెట్ల పెంపకానికి అనుకూలంగా ఉందని గుర్తించి వందల ఎకరాల్లో తోటలు నాటారు. ఆయనను ఆదర్శంగా తీసుకున్న పరిసర గ్రామాల రైతులు జీడి మామిడి, మామిడి తోటల పెంపకం చేపట్టారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో బెల్లంపల్లి, భీమారంలో నర్సరీలు ఏర్పాటు చేసి గిరిజనులకు మామిడి, జీడి మామిడి మొక్కలను ఉచితంగా అందజేశారు. ఎరువులు, మందులు అందజేసి, బోర్లు వేసి తోటల పెంపకాన్ని ప్రోత్సహించారు. మండలంలోని మైలారం, చిత్తాపూర్, దుబ్బపల్లి, నెన్నెల, జంగాల్‌పేటలతోపాటు జిల్లాలోని కాసిపేట, తాండూరు, వేమనపల్లి, చెన్నూరు, భీమారం, జైపూర్ మండలాల్లోని గిరిజన గ్రామాల్లో జీడిమామిడి తోటలు విస్తరించాయి. అప్పట్లో జిల్లాలో దాదాపు నాలుగు వేల ఎకరాల వరకు ఉన్న సాగు విస్తీర్ణం రానురాను తగ్గిపోతోంది.

● తోటలను పునరుద్ధరిస్తే మేలు..

ముదురు తోటలను టాప్ వర్కింగ్‌తో పునరుద్ధరించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. పెద్ద చెట్ల కొమ్మలు కత్తిరించి కొత్తగా అంట్లుకట్టుకుంటే మంచి ఫలితం ఉంటుందని సూచిస్తున్నారు. ముదురు తోటల్లోని చెట్లను పునరుద్ధరించి రెండు, మూడేళ్లలో సుస్థిర దిగుబడులు తేవడానికి టాప్ వర్కింగ్ వరం లాంటిందని పేర్కొంటున్నారు. ఈ ఆధునిక పద్ధతిపై రైతులకు అవగాహన లేకపోవడంతో నష్టపోతున్నారు. ముదురు తోటల పునరుద్ధరణకు పలు ప్రభుత్వ పథకాలు ఉన్నప్పటికీ అవి ఇక్కడి రైతుల దరిచేరడం లేదు. నీటి సౌకర్యం కల్పించి చెట్లను టాప్ వర్కింగ్ చేస్తే కాజుకు పూర్వ వైభవం వచ్చే అవకాశం ఉంది. ఆ దిశగా సర్కారు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

● ప్రాసెసింగ్ విధానం తెలియక నష్టం..

మొదట్లో జీడి గింజల నుంచి కాజు పలుకులు తయారు చేసే ప్రాసెసింగ్ విధానం తెలియక కొన్నాళ్ల రైతులు నష్టపోయారు. అప్పట్లో మార్కెట్లో కాజుకు ఉన్న డిమాండ్ తెలియక మధ్య దళారులకు అతి తక్కువ ధరకు వచ్చి గింజలు అమ్ముకున్నారు. తీరా యాజమాన్య పద్ధతులు, ప్రాసెసింగ్ విధానం, మార్కెట్ మెలకువలు తెలుసుకునే సరికి చెట్లు ముదిరి కాత కాయడం మానేశాయి. ప్రస్తుతం నామమాత్రపు కాతతో పెట్టుబడులు కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికి అయిదారేళ్లుగా కాత కాస్తాయని ఎదురు చూస్తున్నామని చెప్పారు. కాని యేటికేడు చెట్లల్లో బలం తగ్గి పూతకు రావడమే మానేశాయని రైతులంటున్నారు. వాటిని తొలగించి ఇతర పంట పండించుకునేందుకు చెట్లు నరికి వేస్తున్నామని చెబుతున్నారు. జీడి మామిడి తోటల్లో ఇతర అంతర పంటలు వేసే వీలు లేకపోవడంతో భూమి ఉండి కూడా లాభం లేకుండా పోతోందని పేర్కొంటున్నారు. చెట్లు తొలగించి చదును చేసిన భూమిని పత్తి పంటకు కౌలుకు ఇస్తే ఎకరానికి రూ.12 వేల నుంచి 15 వేలు కౌలు వస్తుందని రైతులు అంటున్నారు.

అయిదేళ్లుగా కాత కాయడం లేదు
-బోగారపు మల్లక్క, చిత్తాపూర్, నెన్నెల మండలం



గిరిజనులకు జీడిమామిడి, మామిడి చెట్లు ఐటీడీఏ వాళ్లు గతంలో అందజేశారు. ఆ తోటల్లో కొన్ని ఏళ్లదాక జీడి మామిడి కాయలు బాగానే కాసినయి. ఐదేళ్ల నుంచి పూతకు రావడం లేదు. ఈ యేడు పరిగె కాయల్లా చెట్టుకు పది పన్నెండే ఉన్నాయి. కష్టపడి గింజలు జమ చేస్తే కిలోకు రూ.120 మాత్రమే ఇస్తున్నరు. కరీంనగర్, హైదరాబాదు నుంచి వ్యాపారులు వచ్చి జీడి గింజలు తీసుకెళ్తారు. వ్యాపారులు కాజు పలుకు కిలోకు వెయ్యి రూపాయలకు పైగా అమ్ముకుంటరు.

ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం

ఏసీసీ, ఏప్రిల్ 7: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు హాల్‌లో ఏర్పాటు చేసిన పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, గడ్డం వివేకానంద, గడ్డం వినోద్‌లతో కలిసి పాల్గొన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు విమానాశ్రయం, రైల్వే ప్రాజెక్టు, సిమెంటు పరిశ్రమలు నెలకొల్పుతామని మోదీ ప్రభుత్వం హామీ ఇచ్చి తుంగలో తొక్కిందన్నారు. స్విస్ బ్యాంకుల్లో ఉన్న నల్ల ధనం తెచ్చి దేశ ప్రజల ఖాతాల్లో రూ.15 లక్షల వంతున జమ చేస్తానని చెప్పి మోసం చేశాడన్నారు. సింగరేణి ప్రైవేటీకరణకు పావులు కదుపుతున్నాడని, తెలంగాణలో ఉన్న ఇనుప ఖనిజం, బాక్సైట్ తదితర ఖనిజాలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసేందుకు కుట్రలు పన్నుతున్నాడన్నారు. సింగరేణి బొగ్గు పనికిరాదని, బయటి దేశాల నుంచి బలవంతంగా బొగ్గు కొనుగోలు చేయిస్తున్నాడన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు సహజ వనరులు, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు, తమ వారికి కట్టబెట్టడమే పనిగా పెట్టుకున్నాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యం కొనలేదని, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే పరామర్శించలేదన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు రాష్ట్రంలోని ఏ నియోజకవర్గమైనా, ఏ ప్రాంతమైన కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. రాహుల్‌గాంధీని వారసత్వ నాయకుడని మోదీ విమర్శిస్తున్నాడని, రాహుల్ కుటుంబ సభ్యులది పరివార్ కాదని, త్యాగాల వార్ అన్నారు. దేశంలో దశాబ్దాలుగా అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలు కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినవేనన్నారు. సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, ఆహార భద్రత పథకం వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందన్నారు.



మాట్లాడుతున్న మంత్రి సీతక్క, చేతులు పైకెత్తి ఐక్యత చాటుతున్న మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు

మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ గడ్డం వంశీని ప్రజలు ఆశీర్వదించాలన్నారు. రానున్న రోజుల్లో నేతకాని సామాజికవర్గానికి ప్రత్యేక కార్పొరేషన్, సంచార జాతులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సమాజంలో అన్ని వర్గాల వారికి మేలు చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఆరు గ్యారంటీలను వంద రోజుల్లోనే అమలు చేస్తున్నామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పులు, వడ్డీ చెల్లించే భారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై వేసిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో క్వింటాలు ధాన్యం కొనుగోలులో 10నుంచి 15 కిలోలు డీపీఎంఎస్, రైసుమిల్లర్లు లూటీ చేశారని, రైతులను దోచుకుంటుంటే కేసీఆర్ పట్టించుకోలేదన్నారు. తుక్కుగూడ సభలో రాహుల్‌గాంధీ పాంచ్ న్యాయ్ పేరిట విడుదల చేసిన మేనిఫెస్టోలో మహిళలకు ఏడాదికి లక్ష, కార్మికులకు, విద్యార్థులకు, యువతకు న్యాయం చేసేలా మేనిఫెస్టోను రూపొందించారన్నారు. ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు మాట్లాడుతూ పార్టీని అధికారంలోకి తేవడంలో నాయకులు, కార్యకర్తల కృషి ఎనలేనిదన్నారు. గడ్డం వంశీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఐఎన్‌టీయూసీ నాయకులు జనక్‌ప్రసాద్, వెంకట్రావు, మున్సిపల్ చైర్మన్లు రావుల ఉప్పలయ్య, సుర్మిళ్ల వేణు, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు తూముల నరేష్, చిట్ల సత్యనారాయణ, పూదరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బీసీల న్యాయమైన హక్కుల కోసం ఉద్యమిస్తాం



బీసీ చైతన్య యాత్రలో మాట్లాడుతున్న నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 7: బీసీల న్యాయమైన హక్కుల కోసం ఉద్యమిస్తామని బీసీ సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆదివారం అంబేద్కర్ చౌరస్తాలో బీసీ చైతన్య యాత్రను బీసీ ఉద్యమ నాయకురాలు పేరం అలేఖ్య జెండా ఊపి ప్రారంభించారు. నాయకులు మాట్లాడుతూ బీసీల న్యాయమైన హక్కుల కోసం పోరాడే వారినే రాబోయే ఎన్నికల్లో ప్రజలు గెలిపిస్తారన్నారు. బీసీలు ఎంతో కాలం నుంచి ఎదురుచూస్తున్న జనగణనను చేపట్టాలని డిమాండ్ చేశారు. బీసీల ఓట్లతో గద్దెనెక్కిన పాలకులు అగ్రవర్ణాలకు అనుకూలమైన మనువాద ఎజెండాను అమలు చేస్తున్నారన్నారు. బీసీ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి మనోహర్, నాయకులు మల్లయ్య, రంగు రాజేశం, చంద్రమౌళి, కోటిలింగం, శంకరయ్య, రాజన్న, సోమయ్య, భూమయ్య, అఖిల్, మల్లేష్, గణేష్, పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కార్యవర్గం



సమావేశంలో పాల్గొన్న కార్యవర్గ సభ్యులు

శ్రీరాంపూర్, ఏప్రిల్ 7: నస్పూర్‌లోని ఓ సమావేశ మందిరంలో ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెంచాల శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా తూండ్ల శ్రీనివాస్, కోశాధికారిగా తూర్పాటి వెంకటేష్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ బి.విష్ణువర్ధన్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ మారయ్య, కబడ్డీ అసోసియేషన్ రాంచందర్ వ్యవహరించారు. సభ్యులు సాయి కుమార్, నరేష్, కౌశిక్ రావు, మహేష్, సంధ్యలతో పాటు 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మందమర్రిరూరల్, ఏప్రిల్ 7: మండలంలోని సారంగపల్లిలో ఆదివారం గ్రామస్థుల ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాయమల్లు, కమల్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఉగాది పండుగను ఘనంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాహుల్, పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 7: ఉగాది పండగను ప్రజలందరు ఘనంగా జరుపుకోవాలని అదనపు కలెక్టర్ రాహుల్ పేర్కొన్నారు. క్రోధి నామ సంవత్సర ఉగాది పండగను పురస్కరించుకుని సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో సాహితీ సంరక్షణ సమితి, సంగీత సాహిత్య సుధా వాహిని సంయుక్తంగా నిర్వహించిన ఉగాది స్వాగత కవి సమ్మేళనంలో మాట్లాడారు. సమాజాన్ని మేలుకొలపడం, చైతన్యవంతులను చేయడంలో కవుల పాత్ర ఎనలేనిదన్నారు. వామన్‌రావు, దాసరి శ్రీనాథ్‌గౌడ్ పాల్గొన్నారు.

పంచాంగం ఆవిష్కరణ

ఏసీసీ: వైష్ణవ సేవా సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పంచాంగాన్ని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు ఆదివారం ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీక్రోధి నామ సంవత్సరంలో ప్రజలకు మేలు జరగాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యేను వైష్ణవ సంఘం నాయకులు సన్మానించారు. సంఘం అధ్యక్షుడు గోవర్ధనగిరి అనంతాచార్యులు, ప్రధాన కార్యదర్శి వెంకటరమణచార్యులు , తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫెయిర్‌వెల్ డే



ఫేర్‌వెల్‌డే వేడుకల్లో ప్రిన్సిపాల్, విద్యార్థులు

లక్షెట్టిపేటరూరల్, ఏప్రిల్ 7: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఫేర్‌వెల్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో ముఖ్యమైందని, పట్టు దలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రపాణి, లక్షెట్టిపేట కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గంగయ్య, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కబ్జాకోరల్లో ప్రభుత్వ భూములు

● పట్టించుకోని అధికారులు



దేవాపూర్‌లో వాగును ఆక్రమించి పోసిన మట్టి

కాసిపేట, ఏప్రిల్ 7 : మండలంలోని ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతుంటే సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మంచిర్యాల, బెల్లంపల్లికి జాతీయ రహదారిని ఆధునీకరించడంతో రోడ్డు పక్కనున్న భూముల ధరలకు రెక్కలొచ్చాయి. దీంతో బడా నేతలు భూములను కబ్జా చేస్తున్నారు. మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ముత్యంపల్లి శివారులోని 102 సర్వే నెంబరులో ఎకరం భూమిని ఓ వ్యక్తి ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టాడు. మోడల్ స్కూల్ ప్రహరీ గోడను ఆనుకుని ఇంటి నిర్మాణం చేపట్టినా అధికారులు పట్టించుకోవడం లేదు. కోమటిచేనుకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు టీడీపీ జెండా గద్దెను కూల్చివేసి రోడ్డు పక్కనే షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టినా అధికారులు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తుందని పలువురు పేర్కొంటున్నారు. దేవాపూర్ అంబేద్కర్ రోడ్డు పక్కనున్న వాగును ఆక్రమించి కొందరు ఇంటి నిర్మాణాలు చేపట్టారు. దీంతో వాగు ఉప్పొంగినప్పుడు వరద నీరు ఇండ్లలోకి చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సండ్రల్ పాడ్ బస్టాండ్ వద్ద ఉన్న వాగును కబ్జా చేసి ఏకంగా వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్లు అమ్ముకుంటున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్దనపల్లి శివారులోని పెద్దమ్మ గుడి సమీపంలో 6 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందనే ఆరోపణలున్నాయి. గతంలో పశువుల గ్రాసం పెంపకం కోసం ప్రభుత్వం గ్రామస్తులకు అప్పజెప్పింది. కానీ ఇటీవల సింగరేణి సండ్రల్ పాడ్ నుంచి బెల్లంపల్లికి బైపాస్ రోడ్డు నిర్మించడంలో ఈ భూమి ధరలు ఒక్కసారిగా పది రెట్లు పెరిగింది. దీనిపై కన్నేసిన కొందరు భూమిని కబ్జా చేశారు. మండలంలో ఇంత జరుగుతున్నా రెవెన్యూ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు భూములను కబ్జాదారుల నుంచి కాపాడాలని కోరుతున్నారు. భూ కబ్జాలపై తహసీల్దార్ భోజన్నను వివరణ కోరగా ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదని, భూములను పరిశీలిస్తామని, కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



కాసిపేటలో వాగు ఆక్రమణ

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

ఇల్లు అమ్మబడును.
మంచిర్యాల సిసిసి కార్నర్ ఆదిత్యస్కూల్ దగ్గర, విద్యానగర్‌లో జి+1 ఆర్.సి.సి బిల్డింగ్ అమ్మబడును. సంప్ర : 98495 78536
AJK-185855

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్లను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం,జీతం18k. ఫోన్ : 9160900024 / 9640400073
AJH-14263

3 + 2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : మంచిర్యాల
సెల్ : 99854 11038, 99854 03314
క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : కాగజ్‌నగర్
సెల్ : 99854 08147


మంచిర్యాలలో 43.5 డిగ్రీల ఉష్ణోగ్రత

మంచిర్యాల, ఏప్రిల్ 7: మంచిర్యాల జిల్లాలో ఆదివారం గరిష్టంగా 43.5డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జిల్లాలోని భీమారంలో 43.5డిగ్రీలు, హాజీపూర్‌లో 43.1డిగ్రీలు, నస్పూర్‌లో 42.8, జన్నారంలో 42.5, జన్నారంలోని కవ్వాల్ టైగర్ రిజర్వు ఫారెస్టులో 42.4 డిగ్రీలు, కాసిపేట మండలం కొండాపూర్‌లో 42.3, పాత మంచిర్యాలలో 42.2, జైపూర్ మండల కుందారంలో 42.2, హాజీపూర్ మండలం ర్యాలీలో 41.6, లక్సెట్టిపేట మండలం శాంతాపూర్‌లో 41.5, దండేపల్లి మండలం లింగాపూర్‌లో 41.4, వేమనపల్లి మండలం నీల్వాయి, జైపూర్‌లో 41.2, దండేపల్లి మండలం వెల్గనూర్, చెన్నూర్, నెన్నెలలో 40.8, మందమర్రి మండలం అందుగులపేట్‌లో 40.6, భీమినిలో 40.5, చెన్నూర్ మండలం కొమ్మెరలో 40.3, కోటపల్లి మండలం కొల్లూర్‌లో 40.2, బెల్లంపల్లి, కోటపల్లిలో 40.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

సిర్పూర్(యు)లో చల్లబడిన వాతావరణం

సిర్పూర్(యు), ఏప్రిల్ 7: వారం రోజులుగా ఎండలు మండుతున్నాయి. ఎండలు ఆధికం కావడంతో ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. రెండు మూడు రోజుల నుంచి 40నుంచి 44డిగ్రీల మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అయితే ఆదివారం రోజు వాతావరణం చల్లపడడంతో ప్రజలకు కొంత ఉపశమనం కలిగింది. ఆదివారం ఉదయం మండలంలో అక్కడక్కడా చిను కులు పడ్డాయి.

SUMMER FAMILY ENTERTAINER నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15	SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజిగిరి 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,8.00,11.00,11.45,12.45,2.00,2.45,3.45,5.00,7.35,8.00,10.35,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.15,9.35,10.15,12.30,12.50,3.45,4.05,7.00,7.20,10.15,10.35
జిఎస్ఎమ్ - మదీనగూడ 9.00,9.20,11.45,12.25,12.45,3.10,3.50,4.10,6.35,7.15,7.35,10.40,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.20,10.00,11.40,12.45,1.25,4.10,7.00,7.35,10.30,11.00
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినిమాస్ - బాలానగర్ 9.40,1.00,2.00,4.20,7.40,11.00
సినిమాస్ - చందానగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినీటౌన్ - మియాపూర్ 9.55,1.20,4.05,7.45,11.00

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 సోమ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కై మాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SVC శ్రీలక్ష్మిఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30	విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,1.30,4.00,6.30,9.00,11.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.55,1.40,4.10,7.55,10.45
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,1.00,4.25,7.25,10.25
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.30,11.00,2.00,5.00,8.00,11.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.05,1.05,4.45,7.30,11.10
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.15,1.15,4.25,7.40,10.40
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,11.05,1.00,2.05,4.00,7.00,8.00,10.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.05,1.05,4.05,4.50,7.50,10.50
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.15,1.15,4.15,4.50,7.50,10.50
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.40,2.00,8.10,11.15
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 11.00,1.40,1.55,4.50,7.40,11.15
మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.55,4.50,7.45,10.10
సినిమాస్ - బాలానగర్ 10.30,1.30,4.30,7.30,10.30
సినిమాస్ - చందానగర్ 10.30,1.30,4.30,7.30,10.30
సినీటౌన్ - మియాపూర్ 10.05,1.05,4.45,7.30,10.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,1.00,4.45,7.20,10.30
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45,4.45,7.30,10.30
మూవీటైమ్ - అమీర్‌పేట 10.30,2.15,4.30,8.15,10.30

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	సినిమాస్ - బాలానగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్

ఎస్2 - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	వేణుమాల్ - నిజామాబాద్	తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీదేవి - హన్మకొండ	గీతా - నిజామాబాద్	సినిమాస్ - ఆర్మూర్	మరియు మీ అభిమాన థియేటర్లలో

SHIVA SAI FILMS 9030161717

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా
గలేరియా - పంజాగుట్ట	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినిమాస్ - బాలానగర్
ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి	సినిమాస్ - చందానగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	సినీటౌన్ - మియాపూర్
ఎస్2 సోమ - మల్లాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట్
జిఎస్ఎమ్ - మదీనగూడ	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
నెక్లెస్ సత్య - కవాడిగూడ	స్కై మాల్ - సనత్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	టివోలి - సికింద్రాబాద్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంత్రామాల్ - అత్తాపూర్	షా షహెన్‌షా - చింతల్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్

GLOBAL CINEMAS RELEASE

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	జిఎస్ఎమ్ - మదీనగూడ
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
ఆర్.కె. - బంజారాహిల్స్	ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	అట్రియమ్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
గలేరియా - పంజాగుట్ట	ఎస్2 సోమ - మల్లాపూర్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఐకాన్ - హైటెక్‌సిటీ	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

A NEW AGE CRIME COMEDY నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00am | తారకరామ - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30am	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 2.40pm
సత్యం - అమీర్‌పేట్ 4.15pm	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.30	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.05,10.05	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
ఆర్.కె. - బంజారాహిల్స్ 5.35pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15,4.50	ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
గలేరియా - పంజాగుట్ట 10.35,8.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am
ఐకాన్ - హైటెక్‌సిటీ 1.55,8.05	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00,8.00
పివిఆర్ - ముసారాంబాగ్ 11.05,4.50	సినిమాస్ - బాలానగర్ 1.00,8.00
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి 5.15pm	సినిమాస్ - చందానగర్ 1.00,8.00
అట్రియమ్ - గచ్చిబౌలి 1.55,8.05	సినీటౌన్ - మియాపూర్ 5.35pm
ఎస్2 సోమ - మల్లాపూర్ 5.15pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.35pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45am
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట 4.00pm

GLOBAL CINEMAS RELEASE

ADVENTUROUS BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI THEATRES జగదాంబ 70- ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70 ఎ/సి - దిల్ సుఖ్ నగర్ 11.15,2.15,6.15,9.15	ఇంద్ర పద్మావతి 70- కాచిగూడ 9.15 pm
సినీటౌన్ ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.15	అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్
	కుమార్ 70 ఎ/సి - కాచిగూడ

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,3.50,8.40	ఎం.పి మాల్ - కాచిగూడ 11.15,7.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 11.00,1.50,7.45,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,4.25,7.20,10.20	జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20,8.00,10.50	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.25,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.30,7.50,10.50	నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.35,7.55,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,7.30,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.30,2.30,8.05,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,5.00,10.40	సినిమాస్ - బాలానగర్ 11.00,7.50,10.40
ఆర్.కె. - బంజారాహిల్స్ 2.35,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.10,8.20,11.20	సినిమాస్ - చందానగర్ 11.00,7.50,10.40
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	సినీటౌన్ - మియాపూర్ 2.35,11.00
ఐకాన్ - హైటెక్‌సిటీ 2.10,7.50,10.50	సుధా - శాలిబండ 2.10,8.20,11.10	మూవీటైమ్ - అమీర్‌పేట 7.15 pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 11.05,7.50,10.50	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.20,7.45,10.35	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 1.45,7.45
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 11.15,8.00,11.00	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.30,4.25,7.30,10.20	స్కైమాల్ - సనత్‌నగర్ 7.45 pm
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.50,4.40,10.30	సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.00,4.35,7.30,10.40	టివోలి - సికింద్రాబాద్ 12.00,8.00
అట్రియమ్ - గచ్చిబౌలి 2.25,7.50,10.50	సినీ ప్లానెట్ - కొంపల్లి 11.00,4.35,7.40,10.30	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.15,2.30,6.30,9.30
ఎస్2 సోమ - మల్లాపూర్ 10.50,4.40,10.30	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.05,4.35,7.25,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45,7.30,10.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.15,7.35,10.30	ఏషియన్ రాధిక - కాప్రా 4.25,10.30	మూవీమ్యాక్స్ - మౌలాలి 1.15,7.45
		జె.పి.సినిమాస్ - చందానగర్ 11.05,1.40,7.35,10.35

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

చికిత్స పొందుతూ సింగరేణి కార్మికుడి మృతి

మందమర్రిటౌన్, ఏప్రిల్ 7: పట్టణంలోని ఒకటవ జోన్‌కు చెందిన పాయం వెంకటేశ్వర్లు (53) అనే సింగరేణి కార్మికుడు చికిత్స పొందుతూ మృతిచెందాడు. వెంకటేశ్వర్లు ఆర్కే ఓసీపీలో పనిచేస్తుండగా శనివారం రాత్రి ద్విచక్ర వాహనంపై వస్తుండగా రామన్‌కాలనీ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద అదుపు తప్పి కింద పడడంతో గాయాలపాలయ్యాడు. రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఎస్‌ఐ రాజశేఖర్ తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతుడికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు.

బైక్ చోరీపై విచారణ

జన్నారం, ఏప్రిల్ 7: కానిస్టేబుల్ మహేందర్‌కు సంబంధించిన బైక్ చోరీపై ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ విచారణ చేపట్టారు. ఎస్‌ఐ రాజవర్దన్‌తోపాటు ఆరోపణలు ఎదుర్కొంటున్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్క్రాప్ సంబంధించిన దుకాణదారులతో మాట్లాడినట్లు ఎస్‌ఐ తెలిపారు. గతంలో బైక్ చోరీపై ఫిర్యాదు చేయడంతోనే విచారణ చేపట్టినట్లు తెలిపారు.

శాంతిభద్రతలకు సహకరించాలి


తనిఖీ నిర్వహిస్తున్న ఎస్‌ఐ సంతోష్

శ్రీరాంపూర్, ఏప్రిల్ 7: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతిభద్రతలకు సహకరించాలని ఎస్‌ఐ సంతోష్ పేర్కొన్నారు. కృష్ణకాలనీలో ఆదివారం పోలీసు ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రజలు ఎన్నికల్లో తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు వినియోగించే వాహనాలకు అవసరమైన డాక్యుమెంట్లు ఉండాలన్నారు. కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాల నియంత్రణకు సహకరించాలని కోరారు. పోలీసు సిబ్బంది ఆకుల సత్తయ్య, ముత్యాల సంపత్, గోపతి శ్రీనివాస్, బాలకృష్ణ, గంగాధర్, వెంకన్న, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

దోపిడీ చేసిన వారిపై కేసు నమోదు

ఏసీసీ, ఏప్రిల్ 7: పట్టణంలోని రాంనగర్‌కు చెందిన బొప్పు మల్లేష్ శనివారం లక్షెట్టిపేటలోని శుభకార్యానికి హాజరై రాత్రి 10 గంటల సమయంలో మంచిర్యాల ఐబీ సమీపంలో బస్ దిగాడు. ఇంటికి వెళ్లేందుకు వేచి చూస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు పరిచయం ఉన్న వారిలా మాట్లాడి ఆటోలో ఎక్కించుకుని ఇంటి వద్ద దింపుతామని చెప్పి రంగపేట వైపు నిర్మానుష్య ప్రాంతానికి తీసుకువెళ్లి దాడి చేసి రూ.4 వేల నగదు, రూ.2 వేల విలువైన గడియారం గుంజుకున్నారన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ లక్ష్మణ్ తెలిపారు.

సరుకులు అందజేత


సరుకులు, కంప్యూటర్లు అందజేస్తున్న ఎస్‌బీఐ చీఫ్‌మేనేజర్

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 7: పట్టణంలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆనంద నిలయం అనాథాశ్రమానికి హైద్రాబాద్‌లోని కోఠి ఎస్‌బీఐ బ్యాంకు సహకారంతో రూ.75 వేలు విలువ గల సరుకులు, రూ.లక్ష విలువ గల రెండు కంప్యూటర్లను ఆదివారం ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ అలోక్‌శర్మ అందజేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలను కొనియాడారు. సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్, కోశాధికారి సత్యపాల్‌రెడ్డి, సభ్యులు శ్రీనివాస్, ఆశ్రమం ఇన్‌చార్జీ సత్యనారాయణరావు, రంజిత్‌కుమార్, సదానందం పాల్గొన్నారు.

ఘనంగా దుర్గ అమ్మవారి వార్షికోత్సవం


మహాపూర్ణాహుతి నిర్వహిస్తున్న పండితులు

బెల్లంపల్లి, ఏప్రిల్ 7: పట్టణంలోని రైల్వే రడగంబాల బస్తీలోని దుర్గ అమ్మవారి వార్షికోత్సవాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారీ మల్లోజుల రవిశర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, కంకణధారణ, అఖండ దీపారాధన చేశారు. పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. లక్ష్మీగణపతి, నవగ్రహ, బలిప్రధానం నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. రైల్వే అధికారులు అరుణ్‌కుమార్, అఖిల, శ్రావణ్‌కుమార్, గౌతమి, భక్తులు పాల్గొన్నారు.

నీడ కోసం మూగజీవాల వేదన



దండేపల్లి, ఏప్రిల్ 7: రోజురోజుకు పెరిగిన ఉష్ణోగ్రతలతో మూగజీవాలు అల్లాడిపోతున్నాయి. ఉదయం మేతకు వెళ్లిన పశువులు నీరు, నీడ కోసం పరితపిస్తున్నాయి. మూగజీవులు మరికికుంటలు, వాగులు, చెరువులు, కుంటలో ఉంటూ సాయంత్రం వరకు సేద తీరుతున్నాయి. ఆదివారం దండేపల్లి, నెల్కివెంకటాపూర్ గ్రామాల్లో ఓ చెట్టు కింద సేద తీరుతూ మూగ జీవాలు కనిపించాయి.

ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక


మంచిర్యాల, బెల్లంపల్లి ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యేలు

ఏసీసీ, ఏప్రిల్ 7 : ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక అని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ముస్లిం సోదరులకు ఇచ్చిన ఇఫ్తార్ విందులో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీతో కలిసి పాల్గొన్నారు.

బెల్లంపల్లి: పట్టణంలోని 4వ వార్డులో ముక్తార్ నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే గడ్డం వినోద్‌వెంకటస్వామి పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు చేశారు. ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామాలు


రాజీనామా చేసిన బీఆర్‌ఎస్ నాయకులు

జైపూర్, ఏప్రిల్ 7: బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరవిందరావు ఆధ్వర్యంలో ఎంపీపీ గోదారి రమాదేవి లక్ష్మణ్, పీఏసీఎస్ చైర్మన్ గుండు తిరుపతితోపాటు పలువురు ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఐదుగురు ఎంపీటీసీలు, 9 మంది మాజీ సర్పంచులు రాజీ నామా లేఖను బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్‌కు పంపించారు. ఏ పార్టీలో చేరేది తెలియజేస్తామని వారు పేర్కొన్నారు.

స్మారక క్రికెట్ టోర్నీ ప్రారంభం

కాసిపేట, ఏప్రిల్ 7 : మండలానికి చెందిన బోయిని భీమయ్య యాదవ్ స్మారక క్రికెట్ టోర్నీని ఆదివారం మండల వైస్ ఎంపీపీ విక్రమ్‌రావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడానికి టోర్నీని నిర్వహిస్తుండడంపై అభినందించారు. నిర్వహకులు బోయిని తిరుపతియాదవ్ మాట్లాడుతూ క్రికెట్ టోర్నీలో 12 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. మొదటి బహుమతి రూ.20 వేలు, ద్వితీయ రూ.10 వేలు అందిస్తామన్నారు. నాయకులు రాములు, లచ్చన్న, రవి, మల్లయ్య, వీరయ్య, చంద్రయ్య , పోశం , బలరాం, రాములయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, తిరుపతిరెడ్డి , దాసరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయం అందిస్తున్న పట్టణ మిత్ర బృందం సభ్యులు

మందమర్రిటౌన్, ఏప్రిల్ 7 : పట్టణంలోని రెండో జోన్‌కు చెందిన చిన్నారులు హార్థిక్, కార్తీక్ తల్లిదండ్రులు చనిపోవడంతో ఆదివారం పట్టణ మిత్ర బృందం సభ్యులు పరామర్శించారు. రూ. 15 వేల ఆర్థిక సహాయం అందించారు.

అమ్మమ్మ వద్ద ఉంటున్న చిన్నారులను ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని దాతలు స్పందించాలన్నారు. సభ్యులు మంద తిరుమల్, గుడ్ల రమేష్, సత్యనారాయణ, ఎర్ర రాజు, మహంత్ అర్జున్‌కుమార్, ఇసాక్, మూడారపు శేఖర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులను నమ్మించి.. నగదుతో ఉడాయించి...


గోడు వెళ్లబోసుకుంటున్న వృద్ధులు

జన్నారం, ఏప్రిల్ 7: ఇద్దరు వృద్ధులను మోసం చేసి వారి వద్ద నుంచి రూ.18 వేలు ఎత్తుకెళ్లిన సంఘటన తిమ్మాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సామల బుచ్చయ్య, రాజవ్వల ఇంటికి గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు నెంబరు ప్లేటు లేని ద్విచక్ర వాహనంపై వచ్చారు. వారి ఇంటి పక్కనే ఇల్లు కట్టుకుంటున్న రాజేందర్ రూ.20 వేలు ఇమ్మన్నాడని, ఇంటి నిర్మాణానికి ఇటుక వేశామని నమ్మించారు. ఆ సమయంలో ఇంట్లో ఉన్న బుచ్చయ్య రాజేందర్ ఎక్కడ ఉన్నాడని అడగగా బ్యాంకులో ఉన్నాడని, రూ.2 లక్షలు డ్రా చేయడానికి వెళ్లాడని తెలిపారు. ఆయన వచ్చిన తర్వాత మీకు రూ. 20 వేలు ఇస్తాడని నమ్మబలికారు. రాజవ్వ వద్ద డబ్బులు ఉన్నాయని, ప్రస్తుతం తాళ్లపేటకు వెళ్లిందని చెప్పాడు. దీంతో వారు బుచ్చయ్యను ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని తాళ్లపేటకు వెళ్లి రాజవ్వ దగ్గర రాజేందర్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు నమ్మించారు. అనంతరం బుచ్చయ్యను అక్కడే వదిలి రాజవ్వను ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని తిమ్మాపూర్ వచ్చారు. ఆమె ఇంట్లో ఉన్న రూ.18 వేలు ఇవ్వగా వారు వెళ్ళిపోయారు. అనంతరం రాజవ్వ రాజేందర్ ఇంటికి వెళ్ళగా ఆయన ఇంట్లో ఉండడంతో నీ పేరు చెప్పి రూ. 20 వేలు అడిగారని, నేను రూ.18 వేలు ఇచ్చానని పేర్కొంది. రాజేందర్ వారెవరో నాకు తెలియదు నువ్వు ఎలా ఇచ్చావు, నేను ఇంట్లోనే ఉన్నానని అనడంతో మోసపోయానని వృద్ధులు లబోదిబోమన్నారు. మాజీ సర్పంచు జాడి గంగాధర్‌కు తెలపడంతో ఆయన పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

హాజీపూర్, ఏప్రిల్ 7: ముల్కల్లలోని ఆసాది రమాదేవి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని ఆదివారం పట్టుకున్నట్లు ఎస్‌ఐ గోపతి సురేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ బియ్యం నిల్వ ఉంచారనే సమాచారంతో తనిఖీలు చేయగా 15 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం దొరికిందన్నారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మందమర్రిలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటుచేయాలి

మందమర్రి టౌన్, ఏప్రిల్ 7: మందమర్రిలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. లక్షకు పైగా జనాభా ఉన్నప్పటికి ఫైర్‌స్టేషన్ ఏర్పాటుకు నోచుకోలేదు. అగ్ని ప్రమాదాలు, షాట్ సర్క్యూట్‌లు జరిగినప్పుడు మంటలు చెలరేగి సర్వస్వం కోల్పోయి రోడ్డున పడుతున్నారు. అగ్ని మాపక కేంద్రం ఏర్పాటు చేయాలని దశాబ్దాలుగా ప్రజలు కోరుతున్నా నాయకులు పట్టించుకోవడం లేదు. బెల్లంపల్లి, మంచిర్యాల నుంచి ఫైర్ ఇంజన్ వచ్చే సరికి నష్టం జరిగిపోతోంది.

ఝరి, మోడి గ్రామాల్లో పోలీసుల కవాతు


కెరమెరిలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

కెరమెరి, ఏప్రిల్ 7: కెరమెరి మండలం ఝరి, మోడి గ్రామాల్లో ఆదివారం ఎస్పీ సురేష్‌కుమార్ ఆదేశాల మేరకు పార్లమెంట్‌ఎన్నికల నేపథ్యంలో కేంద్ర బలగాలతో డీఎస్పీ సదయ్య, సీఆర్పీ డీవైఎస్పీ రాకేష్, సీఐ శ్రీనివాస్, ఎస్సై విజయ్‌ల ఆధ్వర్యంలోఓ కవవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కును ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. అనుమానిత వ్యక్తులు కనబడితే సమాచారం అందించలన్నారు. యువత వ్యవసనాలకు దూరంగా ఉండాలని, శాంతి భద్రతల పరిఃరక్షణ, గ్రామాల్లో ప్రశాంత వాతవరణం కల్పించడం, నేరాలు, నిర్మూలించేందుకు ఈ కవాతు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ బలగాలు, పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి ఘన సన్మానం


బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని సన్మానిస్తున్న మేరు సంఘం నాయకులు

ఆసిఫాబాద్, ఏప్రిల్ 7: ఆసిఫాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన రాపర్తి రవీందర్‌ను ఆదివారం మేరు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మేరు సంఘం అధ్యక్షుడు అశోక్, నాయకులు శ్రీనివాస్, శంకర్, నగేష్, గణేష్, సురేష్, సత్యానారయణ తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకంతో బస్సుల్లో పెరిగిన రద్దీ

- బస్సుల కోసం నిరీక్షణ
- ప్రయాణికులతో కిటకిటలాడుతున్న బస్సులు

జైనూర్, ఏప్రిల్ 7: ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మీ పథకంతో ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగింది. ఆదిలాబాద్ నుంచి ఆసిఫాబాద్‌కు జైనూరు మీదుగా గంట గంటకు బస్సులు నడుస్తున్నప్పటికీ సరిపోవడం లేదు. ముఖ్యంగా గురువారం జైనూరు సంతరోజు జనం కిటకిటలలాడుతున్నారు. ప్రయాణికులు ఎండలో బస్సుల కోసం నిరీక్షించాల్సి వస్తోంది. జైనూరు సంతకు కెరమెరి, లింగాపూర్, సిర్పూర్(యు), ఉట్నూరు తదితర మండలాల నుండి వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. దీంతోబస్సుల్లో రద్దీ విపరీతంగా పెరుగుతోంది. రద్దీకి అనుగుణంగా బస్సు ట్రిప్పులు పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు. అదేవిధంగా జైనూరులో బస్టాండ్ లేనందున చెట్ల కింద బస్సుల కోసం చూడాల్సి వస్తోంది. కనీసం బస్సుషెల్టర్ సైతం లేదని దీంతో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రయాణికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రద్దీకి అనుగుణంగా బస్సు ట్రిప్పులు పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు.


బస్సుల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు

భానుడి భగ భగ.. అప్రమత్తతే అండ

- శరీరం నుంచి చెమట రూపంలో నీరు బయటికి వెళ్లడంతో సమస్యలు
- మూత్రపిండాల్లో రాళ్లు, ఇతర ఇబ్బందులు తలెత్తే ఆస్కారం
- వృద్ధులు, పిల్లలు మరిన్ని జాగ్రత్తలు పాటించాలి
- మరీ చల్లటి నీరు వద్దే వద్దు
- ద్రవపదార్థాలు తీసుకోవడం అవసరం



కౌటాల/సిర్పూర్(టి), ఏప్రిల్ 6: భానుడు భగభగమంటున్నాడు. రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో అనారోగ్య సమస్యలు ఎక్కువయ్యే అవకాశం ఉంది. ఏప్రిల్, మే నెలలతోపాటు జూన్ ప్రథమార్థం వరకు సూర్యతాపం కొనసాగనున్న నేపథ్యంలో తగినంత నీటిని తీసుకుంటూ శరీర ఉష్ణోగ్రతలను గమనించుకుంటూ జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వేసవి ఆరోగ్య సమస్యలు అధిగమించవచ్చని వైద్యులు తెలుపుతున్నారు. వేసవిలో తలెత్తే సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నారు.

సాధారణంగా వచ్చే ఆరోగ్య సమస్యలు..

ఎండలు ఎక్కువైనప్పుడు శరీర ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. తద్వారా శరీరంలో నీరు బాగా పోవడం వల్ల నిర్జలీకరణ(డీహైడ్రేషన్)తో హీట్‌క్రాంప్స్, జీర్ణకోశ సంబంధితవ్యాధులు, విరేచనాలు, గుండెలయంలో మార్పులు, రక్తపోటు(బీపీ)లో హెచ్చు తగ్గులు, మూత్రపిండాల్లో రాళ్లు, మూత్రనాళ సమ స్యలు, వేడి దద్దుర్లు(హీట్ ర్యాషెస్) వచ్చే అవకాశం ఉంటుంది.

కండరాలకు తగినంత ఆక్సిజన్ అందక..

వేసవిలో మూత్రపిండాల్లో రాళ్ల సమస్య ఎక్కువగా ఉంటుంది. తగినతంత నీరు తాగకపోవడంతో పాటు గాలిలో తేమశాతం తక్కువగా ఉన్నందు వల్ల శరీరంలో నీరు బయటకు పోతుండడంతో సమస్యలు వస్తాయి. మన శరీరంలో కండరాలకు తగిన ఆక్సిజన్ అవసరం. ఉష్ణోగ్రతల ప్రభావంతో శరీరంలో నీరు తగ్గినప్పుడు మజిల్ క్రాంప్స్ (కండరాలు పట్టే యడం)కు దారి తీస్తుంది. కండరాలకు శరీరం నుంచి తగిన ఆక్సిజన్ అందన ప్పుడు ఇది ఇతర మార్గంలో అవసరాలు తీర్చుకునే క్రమంలో ల్యాక్టిక్ యాసిడ్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఇది మూత్రపిండాలపై ప్రభావం చూపుతుంది. ఇప్పటికే ఆ సమస్య ఉన్న వారికి మరింత నష్టం కలిగిస్తుంది. కొన్ని సందర్భాల్లో ర్యాబో మైలోసిస్ వచ్చి కిడ్నీలు ఫెయిల్ అయ్యే అవకాశం ఉంటుంది. నీళ్లవిరేచనాలు సైతం ఒక్కోసారి మూత్రపిండాలు విఫలమవడానికి కారణమవుతాయని గుర్తించాలి.

తలనొప్పి.. మానసిక ఆందోళన..

వేసవిలో రక్తపోటు(బీపీ) మందులు వాడే వారు వైద్యులను సంప్రదించి వారి సూచనల మేరకు రెండు మూడు నెలలపాటు మార్పులు చేసుకోవడం అవసరం. ఈకాలంలో వచ్చే అనేక ఆరోగ్యసమస్యలకు తలనొప్పిని తొలి హెచ్చరికగా భావించాలి. వెంటనే తగ్గకపోతే వైద్యుడిని సంప్రదించాలి. ఈకాలంలో మానసికసమస్యలు తలెత్తుతాయి. ఒత్తిడి, చికాకు, నిద్రలేమి, ఉత్సాహం తగ్గి నీరసించడం వంటివి ఎక్కువ మందిలో బయట పడుతున్నాయి. ఇవికూడా చెప్పుకోదగిన స్థాయిలో ఉంటున్నాయి.

చల్లిటి నీరు వద్దే వద్దు..

సాధారణంగా ఎండ నుంచి రాగానే చల్లగా ఉన్న నీరు తాగడం, చన్నీటిని కాళ్లు, తలపై పోసుకోవడం లేదా స్నానం చేస్తుంటారు. ఇలా చేయడం వల్ల చిన్న రక్తనాళాలు కుంచించుకుపోయి గుండెపోటుకు దారి తీసే అవకాశం ఉంటుంది. ఎండలో నుంచి వచ్చిన తరువాత వెంటనే సాధారణ మైన నీటిని తాగాలి. అరగంట వరకు చన్నీటితో స్నానం చేయకపోవడం, కాళ్లపై పోసుకోకపోవడం మంచిది. విపరీతంగా వ్యాయమం చేయడం ఎంతమాత్రం మంచిదికాదు. తగిన విరామంతో సరిపడినంత నీరు తీసుకుంటూ వ్యాయమం చేయాలి. ఈ కాలంలో అతిచల్లటి నీరు లేదా ఇతర ద్రవపదార్థాలు తీసుకునేందుకు ప్రాధాన్యత ఇస్తారు. బాగాచల్లగా ఉన్నవాటిని తాగడం వల్ల గొంతునొప్పి ఇతరసమస్యలకు దారితీస్తాయని గుర్తించాలి.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి..

- శరీర ఉష్ణోగ్రతలు కాపాడుకోవడానికి తగినంత నీరు తాగుతుండాలి.
-చల్లటిప్రదేశాల్లో ఉండేందుకు ప్రాధాన్యం ఇవ్వాలి.
- ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి.
- శరీర ఉష్ణోగ్రత తగ్గించే మాత్రల కోసం కొందరు వెతుకుతుంటారు అటువంటివి ఉండవు. సీ విటమిన్ పుష్కలంగా ఉండే పదార్థాలు తీసుకోవాలి.
-మజ్జిగ, ఓఆర్ఎస్‌వంటి వాటికిప్రాధాన్యం ఇవ్వాలి.
- పలుచటి వస్త్రాలు ధరించడం ముఖ్యం
- ఏకదాటిగా ఎండలో ఉండకుండా మధ్య మధ్యలో విరామం ఇవ్వడం చాలా అవసరం.
- తీవ్రమైన ఎండ ఉన్న సమయంలో బయటకు వెళ్లకపోవడం అన్ని విధాల శ్రేయస్కరం.
- వయస్సురిత్యా వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు పాటించాలి.
- వేసవిలో బ్యాక్టీరియాచేరి త్వరగా ఆహార పదార్థాలు చెడిపోతాయి. ఇలాంటివి తీసుకున్నప్పుడు అనారోగ్యం బారన పడే అవకావం ఉంటుంది. తాజా ఆహారం తీసుకోవాలి.

కూల్..కూల్‌గా.. కూలర్లు

- వేసవి నుంచి రక్షణకు ఎంతో ఉపయోగం
- ముమ్మరంగా కూలర్‌ల విక్రయాలు


అమ్మడానికి సిద్ధంగా ఉన్న కూలర్లు

వాంకిడి, ఏప్రిల్ 7: ఎండాకాలం అనగానే మనందరకీ గుర్తొచ్చేవి కూలర్లే.. ఎండనుంచి ఉపశమనానికి, వేసవితాపం నుంచి రక్షణకు ప్రతిఇంట్లో కూలర్‌లు దర్శనమిస్తుంటాయి. వేసవికాలం ప్రారంభం కావడంతో మండలంలో కూలర్ల విక్రయాలు ఉపందుకున్నాయి. రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. భానుడి ప్రతాపానికి ఉక్కపోతనుంచి రక్షణ పొందేందుకు ప్రజలు కూలర్ల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో మండలంలోని పలు ఎలక్ట్రికల్ దుకాణాల్లో ఇప్పటికే వ్యాపారులు కూలర్లను అందుబాటులో ఉంచారు. వీటి ధర నాణ్యతను బట్టి రూ.2000నుంచి రూ. 6వేల వరకు నిర్ణయిస్తున్నారు. ఫైబర్, ఇనుప కూలర్లు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. కుమరం భీం జిల్లా రెబ్బెన, మంచిర్యాల జిల్లా కేంద్రంతోపాటు మహారాష్ట్రలోని చంద్రపూర్ నుంచి కూలర్లను వ్యాపారులు దిగుమతి చేసుకుంటున్నారు. సీజన్‌లో సుమారు ఒక్కో దుకాణంలో రెండు వందల కూలర్లకు పైగా అమ్ముడవుతుంటాయని వ్యాపారులు చెబుతున్నారు. మండలకేంద్రంలోని ప్రజలతో పాటు మారుమూల గ్రామాల నుంచి వచ్చే ప్రజలు కూలర్లను కొనుగోలు చేస్తుంటారని వ్యాపారులు పేర్కొంటున్నారు. పెళ్లిళ్ల సీజన్ కావడంతో కట్నకానుకల జాబితాలోను కూలర్‌లు చేరడంతో వేసవికాలంలో కూలర్‌లకు డిమాండ్ అధికంగా ఉంటుందని తెలుపుతున్నారు. టేబుల్‌పై ఉంచుకునే పర్సనల్ కూలర్‌తోపాటు పెళ్లిళ్ల సందర్భంగా ఫంక్షన్‌హాళ్లలో, హోటళ్లలో వినియోగించే జంబో కూలర్లు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. కూలర్‌ల విక్రయాలతోపాటు పాత మరమతులు కూడా చేస్తున్నారు.

అందుబాటు ధరలో..

- సైఫ్‌ఖాన్, వ్యాపారస్తుడు



ప్రతిసంవత్సరం ఎండాకాలంలో రెండు వందలకు పైగా కూలర్లు విక్రయిస్తుంటాం. గ్రామీణ ప్రాంతాల నుంచి కొనుగోలు కోసం వచ్చే ప్రజలకు అధికధరలకు విక్రయించకుండా సరసమైన ధరలకు కూలర్లను విక్రయిస్తాను. కొత్త ఐరన్, ఫైబర్ కూలర్లతోపాటు పాత కూలర్లకు గడ్డి, ఇతర ముడిసరకులు వేసి మరమత్తులు చేసి ఇస్తుంటాము. మండల ప్రజల ఆర్థికస్థోమతను బట్టి కూలర్‌ల విక్రయాలు జగుతుంటాయి.

ఇంతవరకు లభించని పులుల జాడ

- బతికి ఉన్నట్టా..? లేక చనిపోయినట్టా..?

కాగజ్‌నగర్, ఏప్రిల్ 7: కాగజ్‌నగర్ దరిగాం అటవీ ప్రాంతంలో రెండు నెలల క్రితం ఆవు కళేబారాన్ని తిన్న పులుల్లో రెండు మృత్యువాత పడగా, మరో రెండు ఏమయ్యాయనేది మిస్టరీగా మారింది. ఇంత వరకు వాటి ఆచూకీ లేదు. అసలు బతికిఉన్నాయా..? లేక మృతిచెందాయా..? తెలియలేదు. రెండు పులుల మృత్యువాత కేసును మిస్టరీ చేధించిన తర్వాత ముగ్గురిపై కేసునమోదు చేసిరిమాండుకు తరలించిన విషయం తెలిసిందే. ఈ సంఘటన తరాత్వ అటవీ ప్రాంతాన్ని ఉమ్మడి జిల్లా అటవీసిబ్బందితో జల్లెడ పట్టించారు. అయినా రెండు పులుల ఆచూకీ ఇంతవరకు లభించలేదు. ఈ పులులు ఏమైనట్టు బతికి ఉన్నాయా..? లేక మృత్యువాత పడ్డాయనే అనే సందేహం అందరిలోను వ్యక్తమవుతోంది. పులుల మృత్యువాత తర్వాత శాఖాపరమైన చర్యలు తీసుకున్నప్పటికీ కూడా ఈ కేసును ఇంతవరకు చేధించలేదు. ఈ పులులు బతికి ఉంటే అధికారులు ఎందుకు ప్రకటించటం లేదని అంతా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈరెండు పులుల ఎక్కడున్నాయి..? అసలు ట్రాప్‌కెమెరాకు చిక్కాయా..? లేదా అనే అంశాలపై నిశితంగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అంతా కోరుతున్నారు. ఈవిషయమై జిల్లా అటవీఅధికారి నీరజ్‌కుమార్ టిబ్రెవాల్‌ను వివరణ కోరగా త్వరలోనే వివరాలు వెల్లడిస్తామన్నారు.

నాలుగు నెలలుగా అందని వేతనాలు

దహెగాం, ఏప్రిల్ 7: నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేదని మిషన్ భగీరథలో పనిచేస్తున్న ఉద్యోగులు తెలిపారు. ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి తమ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విజయ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



కొలిక్కిరాని కార్మికుల సమస్య

- విధుల్లోకి తీసుకోని ఎస్పీఎం యాజమాన్యం
- ఇబ్బంది పడుతున్న కార్మికులు
- వర్తించని కార్మికచట్టాలు

కాగజ్‌నగర్ టౌన్, ఏప్రిల్ 7: ఎస్పీఎంలోని కార్మికుల సమస్య కొలిక్కి రావటం లేదు. 27సెప్టెంబరు 2014లో ఎస్పీఎం షట్‌డౌన్ పేరిట మూసివేయగా, వివిధ పోరాటాల ఫలితంగా ఎన్‌సీఎల్‌టీ కోర్టులో జేకే యాజమాన్యానికి అప్పగించి ఆగస్టు 2, 2018 పునఃప్రారంభించారు. మిల్లు తెరుచుకున్న సంబరాలు జరిపినప్పటికీ కొత్తగా వచ్చిన జేకె యాజమాన్యం కార్మికులను విధుల్లో తీసుకునే ప్రక్రియలో మెలిక పెట్టడంతో 200 మంది కార్మికులకు చోటు దక్కలేదు. అప్పుడే కార్మికులంతా కూడా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మిల్లు పునఃప్రారంభం చేసేందుకు ఎన్‌సీఎల్‌టీ (నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్) కోర్టులో 1200 మందిని విధుల్లోకి తీసుకునేందుకు ఒప్పందం కూడా చేసుకుంది. రెండేళ్ల పాటు చర్చలు జరిపినా కూడా యాజమాన్యం విధుల్లోకి తీసుకోలేదు. దీంతో కార్మికులు, స్టాఫ్ ఉద్యోగులంతా కలిసి సిర్పూరు పేపర్ మిల్లు స్టాఫ్అండ్‌వర్కర్ వెల్ఫేర్ అండ్ నెగోషియేషన్ కమిటీని ఏర్పాటు చేసి దశల వారీ పోరాటం ప్రారంభించారు. ఈ ప్రాంతవాసులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్న ఉద్దేశ్యంతో అప్పటి సీఎం కేసీఆర్ రాయితీలిచ్చి పునఃప్రారంభించినప్పటికీ యాజమాన్యం మాత్రం కార్మికులను హక్కులను కాలరాస్తూ వచ్చింది. మిల్లు పునఃప్రారంభించే సమయంలో ట్రేడ్ యూనియన్ సంఘాలను లేకుండా చేసింది. దీంతో యాజమాన్యం ఒత్తిడి కార్మికులపై కాలక్రమేణా పెరిగింది. ఒక వైపు సంఘాలు లేక పోవటంతో కార్మికులు తమ బాధలు చెప్పుకునే దిక్కులేకుండా పోయింది. ఎస్పీఎం స్టాఫ్, కార్మికులను పూర్తి స్థాయిలో విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ అన్ని సంఘాల ఆధ్వర్యంలో రిలే దీక్షలను ప్రారంభించారు. అయినా కూడా ఎలాంటి పురోగతి లేదు. ఒక వైపు ఉపాధి లేకపోవటం మరోవైపు వయసు మీద పడటంతో కార్మికులు నిస్సహాయస్థితికి చేరుకున్నారు. అయినా కూడా యాజమాన్యం మెట్టు దిగటం లేదు. అప్పటి యాజమాన్యం మిల్లును 2014లో మూసివేయగా ఏడాదిన్నర పాటు తాము నిత్యం విధులకు హాజరైనట్టు తమకు కార్మిక చట్టాల ప్రకారం పూర్తి స్థాయి జీతం చెల్లించాలని కార్మికులంతా డిమాండు చేస్తున్నారు. మిల్లు పునఃప్రారంభమై ఇప్పటికీ ఆరేళ్లు గడుస్తోందన్నారు. ఇంతవరకు తమ భవిష్యతు గురించి ఆలోచించటం లేదని పలువురు యాజమాన్యం తీరుపై మండిపడుతున్నారు. కాగా, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోకి రావటంతో పరిస్థితులన్నీ మారిపోయాయి. కార్మికులంతా కూడా కొత్త ప్రభుత్వం తమ భవిష్యత్తు గురించి తప్పకుండా చక్కటి నిర్ణయం తీసుకుంటుందని కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు. నెలరోజుల క్రితం కూడా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కార్మికులతో మాటామంతి కార్యక్రమాన్ని నిర్వహించి కార్మికులకు అన్నివిధాల న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. తమను ఎప్పుడెప్పుడు విధుల్లోకి తీసుకుంటారా అని కార్మికులంతా వేచి చూస్తున్నారు.

యాజమాన్యం వెంటనే కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి..

-సూర్యప్రకాష్, కన్వీనర్, ఎస్పీఎం స్టాఫ్అండ్‌వర్కర్ వెల్ఫేర్ నెగోషియేషన్ కమిటీ



జేకే యాజమ్యాం కార్మికుందరినీ విధుల్లోకి తీసుకోవాలి. 200మంది స్టాఫ్, కార్మికులను ఇంతవరకు విధుల్లోకి తీసుకోలేదు. వారంతా చాలా దుర్భర పరిస్థితుల్లో కాలం వెళ్లదీస్తున్నారు. కార్మికులకు రావాల్సిన డబ్బులను కూడా ఇంత వరకు ఇవ్వలేదు. యాజమాన్యం వెంటనే స్పందించి విధుల్లోకి తీసుకోవాలి. ఈ ప్రాంత కార్మికులకు న్యాయం జరుగుతుందని ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రారంభించినప్పటికీ యాజమాన్యం స్పందించకపోవటం దారుణం.

సుర్రుమంటున్న సూర్యుడు

- జిల్లాలో మండుతున్న ఎండలు
- రికార్డు స్థాయిలో నమోదు అవుతున్న ఉష్ణోగ్రతలు
- వడగాలులతో అల్లాడుతున్న జనం
- 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు



ఆసిఫాబాద్‌లో మధ్యాహ్నం నిర్మానుష్యంగా మారిన వివేకానంద చౌక్

ఆసిఫాబాద్, ఏప్రిల్ 7: రోజురోజుకు ఎండల తీవ్రత పెరుగుతుండగా జిల్లాలో రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరగవచ్చని ఇప్పటికే వాతావరణశాఖ హెచ్చరి కలు జారీ చేసింది. ఆదివారం జిల్లాలో 44.4డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. మధ్యాహ్నం ఎండవేడిమి ఎక్కువగా ఉండడంతో జనాలు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. ఉదయం 9గంటల నుంచే ఎండ అధికమై ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. మధ్యాహ్నం రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎండతీవ్రత అధికమవుతుండడంతో ప్రజలు అవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని అధికారులు సూచిస్తున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో తాగునీటికోసం మూగజీవాలు అల్లాడుతున్నాయి. చెరువులు, కుంటలు, బావులు అడుగం టుతున్నాయి.

జిల్లాలో 44.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు..

జిల్లాలో ఆదివారం 44.4డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పెంచికల పేట మండలంలో 44.4డిగ్రీలు, రెబ్బెన, కాగజ్‌నగర్, దహెగాంలలో 43.9డిగ్రీలు, కౌటాలమండలంలో 43.5డిగ్రీలు, తిర్యాణిమండలంలో 43.1 డిగ్రీలు, బెజ్జూరు మండలంలో 42.4డిగ్రీలు, ఆసిఫాబాద్‌లో 42.3డిగ్రీలు, కెరమెరి మండలంలో 42.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

హనుమాన్ ఆలయంలో సుగుణక్క పూజలు



పూజలు చేస్తున్న ఆత్రం సుగుణక్క

జైనూర్, ఏప్రిల్ 7: మండలంలోని జంగాం ఘాట్‌లో ఉన్న హనుమాన్ ఆలయంలో కాంగ్రెస్‌పార్టీ ఎంపీఅభ్యర్థి ఆత్రం సుగుణక్క ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రానున్న లోకసభ ఎన్నికల్లో తన గెలుపొందేలా ఆశీర్వదించాలని సుగుణక్క కోరారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో మార్లవాయి మాజీ సర్పంచ్ కనకప్రతిభ, మాజీ ఉపసర్పంచ్ జుగునాక సావిత్రిబాయి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అయ్యుబ్ ఖాన్, మండలపార్టీ అధ్యక్షుడు అబ్దుల్‌ముకీద్, నాయకులు సుద్దాల శ్రీనివాస్, ఉద్దాల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ వారియర్స్‌కు ఫోన్, సిమ్‌కార్డులు

ఆసిఫాబాద్, ఏప్రిల్ 7: సైబర్ బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లాలోని పోలీసుస్టేషన్ల వారీగా సైబర్‌వారియర్స్‌కు ఫోన్‌లు, సిమ్ కార్డులు పంపిణీ చేశామని ఎస్పీ సురేష్‌కుమార్ తెలిపారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సైబర్‌నేరాలకు గురైన బాధితులకు మెరుగైనసేవలు అందించేందుకు సైబర్ సెక్యూరిటీ బ్యూరోడైరెక్టర్, అదనపుడీజీపీ శిఖాగోయల్ ఆదేశాల మేరకు ఫోన్‌లు, సిమ్ కార్డులు పంపిణీ చేసినట్లు తెలపారు. సైబర్ నేరాలకు గురైన బాధితులు టోల్‌ఫ్రీనెం.1930కి కాల్ చేసి గాని లేదా ఎన్‌సీఆర్‌పీ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. అనంతరం వారి అప్లికేషన్ స్టేటస్‌ను తెలుసుకోవడానికి తిరిగి 1930కాల్ చేసి వెంబడే తమ ఏరియాలో గల సైబర్ వారియర్‌కు సులువుగా ఫోన్ కనెక్ట్ అయి తమ అప్లికేషన్ స్టేటస్ తెలుసుకోవడానికి వీలుటుందన్నారు. సైబర్ నేరానికి గురైన బాధితులు ఎంత త్వరగా వీలైతే అంతత్వరగా సమాచారాన్ని ఇవ్వగలిగితే అంత త్వరగా నేరాన్ని నియంత్రించడానికి వీలవుతుందన్నారు. ఆలస్యం అయితే పరిస్థితి జటిలంగా మారుతుంది. జిల్లా ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలన్నారు.

ప్రశాంతంగా 'మోడల్' ప్రవేశ పరీక్ష

ఆసిఫాబాద్ రూరల్, ఏప్రిల్ 7: జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన మోడల్‌స్కూల్ ప్రవేశపరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఉదయం 6వతరగతికి, మధ్యాహ్నం 7నుంచి 10వతరగతికి పరీక్షలు నిర్వహించారు. జిల్లాకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల, టీఎస్‌మోడల్‌పాఠశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 6వతరగతిలో 915మందికి గాను 810మంది విద్యార్థులు హాజరు కాగా105మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 7వ తరగతిలో 362మందికిగాను 309 మంది హాజరు కాగా53మంది హాజరుకాలేదు. 8వతరగతిలో 255 మందికిగాను 208మంది హాజరుకాగా 47మంది గైర్హాజరయ్యారు. అలాగే 9వతరగతిలో 172గాను151 మంది హాజరుకాగా 21మంది గైర్హాజరయ్యారు. 10వతరగతిలో 36మందికిగాను 28మంది హాజరు కాగా 8మంది గైర్హాజరయ్యారు. పరీక్షాకేంద్రాలను డీఈవో అశోక్, పరీక్షల సహాయకమిషనర్ ఉదయ్‌బాబు పరిశీలించారు.

సిర్పూర్(యు): మండలకేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఆదివారం మోడల్‌స్కూల్ ప్రవేశపరీక్ష ప్రశాం తంగా జరిగినట్లు మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటస్వామి తెలిపారు. సిర్పూర్(యు) మోడల్ స్కూల్‌లో 100సీట్లు ఉండగా 182మంది విద్యార్థులు దరఖాస్తు చేశారన్నారు. అందులో 167మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు.అదేవిధంగా 7,8,9 తరగతులలో ఖాళీ సీట్ల కోసం కూడ అర్హత పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు.

పులి దాడిలో ఆవు మృతి

బెజ్జూరు, ఏప్రిల్ 7: మండలంలోని అటవీ ప్రాంతానికి మేతకు వెళ్లిన ఆవుపై పులిదాడి చేయడంతో మృతి చెందింది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని పెద్దసిద్దాపూర్ గ్రామానికి చెందిన గుర్లెశంకర్ ఆవు శనివారం గ్రామసమీపంలోని అటవీప్రాంతానికి మేతకు వెళ్లితిరిగిరాలేదు. దీంతో అటవీప్రాంతంలో గాలించగా ఆదివారం మత్తడిఏరియాలో ఆవు కళేబరం కనిపించడంతో అటవీఅధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో బీట్‌అధికారులు అనిత, వెంకటేష్ సంఘటనస్థలాన్ని పరిశీలించి పులిదాడి చేయడంతో ఆవుమృతి చెందిందని నిర్ధారించారు. దీంతో తక్షణసాయం కింద సెక్షన్ అధికారి శ్రీనివాస్, బీట్‌అధికారి అనితబాధితుడికి రూ.5వేలు అందజేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వాంకిడి, ఏప్రిల్ 7: మండలంలో సోమవారం ఉదయం 10నుంచి2గంటలవరకు విద్యుత్‌సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏడీఈ శ్రీనివాస్, ఏఈ శ్రీకాంత్ తెలిపారు. 33కేవీ లైన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు.

ఇన్‌చార్జీ ఎఫ్‌డీవోగా అప్పలకొండ

కాగజ్‌నగర్, ఏప్రిల్ 7: కాగజ్‌నగర్ ఇన్‌చార్జీ ఎఫ్‌డీవోగా అప్పలకొండ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్‌చార్జీగా డీఎఫ్‌వో నీరజ్‌కుమార్ టిబ్రేవాల్ కొనసాగుతున్నారు. ఆసిఫాబాద్ డివిజనల్‌లో ఎఫ్ఆర్‌వోగా పనిచేస్తున్న అప్పలకొండను ఇక్కడికి బదిలీ చేశారు.

7లక్షల కోట్ల అప్పులున్నా పథకాలు అమలు చేస్తున్నాం

- మన వనరులను బీజేపీ కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టుతుండ్రు
- కులాల,మతాల పంచాయతీ తప్ప బీజేపీ పదేళ్లలో చేసిందేమి లేదు
- మంత్రి సీతక్క



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

ఆసిఫాబాద్ రూరల్, ఏప్రిల్ 7: కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చేసరికి రాష్ట్రంలో రూ.7లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని, సంవత్సరానికి రూ.70వేల కోట్ల వడ్డీ కడుతున్నా ఇచ్చినమాట ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో తాటియా గార్డెన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ బూత్‌స్థాయి ఏజెంట్ల శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల కోడ్ రావడం ఇందిరమ్మ ఇళ్ల ముగ్గులు వేయలేక పోయామని అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్నికల తరువాత ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. బీజేపీ ప్రభుత్వం ఆదివాసీ ప్రాంతాల్లో మన వనరులపై అదానీ, అంబానీలకు హక్కులు కల్పిస్తూ ప్రశ్నించే వారిని, ఉద్యమకారులను అణిచివేస్తోందని విమర్శించారు. మంచినీళ్లకోసం బోర్‌వెల్ కూడా వేయనివ్వకుండా వైల్డ్ లైఫ్‌రిజర్వు ఫారెస్టు, టైగర్ జోన్ పేరుతో మోదీ ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందని మండిపడ్డారు. రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ అన్నివర్గాలను మోసం చేసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ నామరూపాలు లేకుండా పోతుందని ఎద్దేవా చేశారు. సమావేశంలో జడ్పీచైర్మన్ కోనేరు కృష్ణా రావు, జిల్లాఅధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, నాయకులు శ్యాంనాయక్, రావిశ్రీనివాస్, గణేష్‌రాథోడ్, అనీల్‌గౌడ్,బాలేష్‌గౌడ్, చరణ్, వసంత్‌రావు, మంగ, కృష్ణకుమారి, కళావతి పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ నిరసన హాస్యాస్పదం..

రైతుల కోసం అంటూ మొసలికన్నీరు కారుస్తూ బీఆర్ఎస్, బీజేపీలు చేస్తున్న నిరసనదీక్షలు హాస్యాస్పదమని రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆమె మాట్లాడారు. పదేళ్లలో తెలంగాణను విధ్వం సం చేశారని బీఆర్ఎస్‌పై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో రైతులు పండించిన పంటలో క్వింటాలుకు 10నుంచి 15కిలోల కోతలు రైతులు మరిచిపోలేదన్నారు. పార్ల మెంట్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీతో కలిసి రైతుల పక్షాన పోరాడుతున్నట్లు నటిస్తున్నారని ఆరోపించారు. సోనియా గాంధీ కుటుంబానికి రాష్ట్రంపై ఎంతో ప్రేమఉందని ఇప్పటికే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని పార్లమెంట్‌లు స్థానాలు కూడా అదేవిధంగా సాధిస్తామన్నారు. కొత్తగా ఇక్కడ హామీలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా అభివృద్ధి కోసం పరితపిస్తున్నా మన్నారు. రాష్ట్రంలో తాముకేవలం ప్రజా సేవలకులమేన న్నారు. పదేళ్లలో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులు విధ్వంసానికి గురయ్యాయని దీనికి నిదర్శనమే కుమరంభీం, వట్టివాగు, కడెం, కాళేశ్వరం ప్రాజెక్టులు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈప్రాజెక్టులు సరిచేసి ఉంటే రెండు పంటలకు నీళ్లు అందించే అవకాశం ఉండేదన్నారు. అప్పుడు ఈ ప్రాంతంలో పేదరికం లేకుండా చేసే వీలుండేదన్నారు. బీజేపీ దేశంలో కులమతాలను అడ్డుపెట్టుకుని అధికారంలోకి రావాలని ప్రయత్నాలు చేస్తోందన్నారు. ప్రజలు గొప్పవారని తమ పాలకులను వారే నిర్ణయించుంటారన్నారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, నాయకులు శ్యాంనాయక్, బాలేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి సీతక్క

ఆసిఫాబాద్: ఎంఐఎంపార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని రోజ్‌గార్డెన్ ఫంక్షన్‌హాలులో ఆదివారం రాత్రి ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మంత్రి సీతక్క పాల్గొన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు, కాంగ్రెస్‌పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జీ శ్యాంనాయక్, మాజీఎంపీపీ బాలేశ్వర్‌గౌడ్, ఎంఐఎం టౌన్ అధ్యక్షుడు సల్మాన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ

లింగాపూర్, ఏప్రిల్ 3: మండలకేంద్రంలోని బీఆర్ఎస్ నాయకుడు జాదవ్ రమేశ్ కుటుంబాన్ని ఆదివారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పరామర్శించారు. ఇటీవల జాదవ్‌రమేశ్ కొడుకు ఉట్నూర్ వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యంతో ఉండాలన్నారు. ఆమెవెంట మండలనాయకులు గణపత్,కిషన్,రాహుల్ తదితరులుఉన్నారు.



రమేశ్‌ను ఓదారుస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

పోచమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు



కాగజ్‌నగర్‌లో పోచమ్మకు మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు



లగ్గాం ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

ఆసిఫాబాద్, ఏప్రిల్ 7: ఆసిఫాబాద్ మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో ఆదివారం పోచమ్మ ఆలయంలో మహిళలు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఉగాది పర్వదినం కంటే ముందుపోచమ్మ ఆలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించడం ఇక్కడ అనవాయితీ. దీంతో పట్టణంతో పాటు మండలంలోని ఆయాగ్రామాల్లో బోనాలుఎత్తుకొని ఊరేగింపుగా పోచమ్మ ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ పోచమ్మ గుడిలో ఆదివారం భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. చివరి ఆదివారం కావటంతోభక్తులు ఆలయానికి పోటెత్తారు.దాదాపు మూడు గంటలపాటు తల్లిని దర్శించుకునేందుకు సమయం పట్టింది.

దహెగాం: మండలంలోని లగ్గాం ఆలయంలో మహిళలు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఉగాది ముందు ప్రత్యేక పూజలు నిర్వహించడం అనవాయితీగా వస్తోంద న్నారు. పూజలను వేదపండితులు శ్రీకాంత్‌చారి ఆధ్వర్యంలో నిర్వహించారు.

14న అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

బెజ్జూరు, ఏప్రిల్ 7: సిర్పూర్ నియోజకవర్గ అంబేద్కర్ జయంతి ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో ఈనెల14న కాగజ్ నగర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా నిర్వ హించనున్న ర్యాలీలో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్, సునీల్ అన్నారు. కమిటీసభ్యులు నియోజకవర్గంలోని దహెగాం, పెంచికల పేటతోపాటు ఆయా మండలాల్లో పర్యటించిన సందర్భంగా ఆదివారం బెజ్జూరు మండల కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని బుద్ధవిహార్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు వెంకటేష్, శ్రీనివాస్, లింగయ్య, శివరాం, శ్రీకాంత్, సదాశివ్, పోశన్న, దేవాజీ తదితరులు పాల్గొన్నారు.

డీఎంపై చర్యలు తీసుకోవాలి

ఆసిఫాబాద్, ఏప్రిల్ 7: ఆసిఫాబాద్ డిపోలో పల్లెవెలుగు బస్సులను ఉపయోగిస్తూ ఎక్స్‌ప్రెస్ చార్జీలు వసూలు చేస్తున్న డిపోమేనేజర్ విశ్వనాథ్‌పై చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీనాయకుడు ఉపేందర్ డిమాండ్‌చేశారు.ప్రయాణికుల నుంచి అధికచార్జీలు వసూలు చేస్తున్నారని, రూ.30ఉంటేరూ.50 తీసుకుంటున్నారని ఈ విషయంలో ఎండీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

చెక్‌పోస్టుల్లో నగదు పట్టివేత

సిర్పూర్(టి), ఏప్రిల్ 7: సిర్పూర్(టి) మండలం వెంకట్రావుపేట ఎక్స్‌రోడ్డు వద్ద ఆదివారం వాహనాల తనిఖీల్లో భాగంగా రూ.1.89 లక్షల నగదును పట్టుకున్నట్లు ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లాకు చెందిన లోకిని గణేష్ మహారాష్ట్రలోని కుర్కడే నుంచి పెద్దపల్లికి నగదుతో వెళ్తుండగా తనిఖీల్లో భాగంగా పట్టుకున్నట్లు తెలిపారు. నగదుకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో సీజ్ చేసి ఎఫ్ఎస్‌టీ టీంకు అప్పగించినట్లు తెలిపారు.

వాంకిడి: మండలంలోని టోల్‌ప్లాజా వద్ద ఆదివారం వాహనాలు తనిఖీ చేస్తుండగా సరైన ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.60వేల నగదును పట్టుకున్నట్లు ఎస్సై సాగర్ తెలిపారు. జెండాగూడ గ్రామానికి చెందిన జాడి అశోక్ కారులో ఆసిఫాబాద్ వైపు ఉంచి వాంకిడి వెళ్తుండగా అతనివద్ద రూ.60వేలు పట్టుకున్నట్లు తెలిపారు. సరైన ఆధారాలు లేని కారణంగా నగదు సీజ్‌చేసి ఎస్ఎస్ టీ టీంకు అప్పగించినట్లు తెలిపారు.

CHANGE OF NAME

I, MEERA GAIN W/o. MANDAL CHIRANJIT., Resident of Address Nazrulnagar, Village No - 12, Mandal Kaghaznagar Dist: Kumarambheem Asifabad, have Changed my name from MEERA GAIN (Existing Name of spouse as per Change of Next of Kin Record / Service Documents) to MEERA MANDAL proposed / adopted. (New Name) vide Affidavit dated 30.03.1999.before Junior Civil court Godhavarikhani.

ప్రభుత్వ స్థలం కబ్జా



ఆసుపత్రి ఎదుట ఏర్పాటు చేసిన కంచే

పెంచికలపేట, ఏప్రిల్ 7: మండల కేంద్రంలోని ప్రాథమికఆరోగ్యకేంద్రం ఎదుట గల ప్రభుత్వ స్థలాన్ని ఆదివారం కొందరు వ్యక్తులు అక్రమంగా కంచే ఏర్పాట చేసి కబ్జా చేశారు. పంచాయతీకార్యదర్శి చంద్రశేఖర్ ఆపేందుకు ప్రయత్నిస్తే ఆగకుండా కంచె ఏర్పాటుచేశారు. అనంతరం కబ్జాను అడ్డుకుంటున్న తన విధులకు ఆటంకం కలిగించారని ఆయన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

కంకర రోడ్డుతో ఇబ్బందులు

సిర్పూర్(టి), ఏప్రిల్ 7: సిర్పూర్(టి) బస్టాండు నుంచి రైల్వే స్టేషన్ వెళ్లే రోడ్డు మార్గంలో జడ్పీపీఎస్ పాఠశాలను నుంచి ఈడెన్‌గార్డెన్ పాఠశాల వరకు సుమారు వందమీటర్ల రోడ్డును మరమ్మతు కొరకు మూడునెలల క్రితం తవ్వారు. కంకర కూడా వేశారు. కానీ రోడ్డు మరమ్మతు పనులు పూర్తి కాకపోవడం ఈ మార్గం గుండా వెళ్లే ద్విచక్ర వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అధికారులు, కాంట్రాక్టర్ స్పందించి పను లను త్వరగా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



నత్తనకన కొనసాగున్న రోడ్డు పనులు

సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి

అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులు గా చేరాలనుకుంటున్నారా!

అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితె చాలు మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.

పత్రిక పంపిణీలో మీకు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్నట్లు యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

మంచిర్యాల : 94929 68431

బెల్లంపల్లి : 77806 58811

కుమ్రంభీం ఆసిఫాబాద్ : 84639 54674

C.O : 99854 11276

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్